ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 19 ఏప్రిల్, 2024 | పేజీలు : 05

## నిర్మల్ లో 7,36,642 మంది ఓటర్లు



మెయిన్‌లో...

# మంత్రి పొన్నంకు ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ బార్ అసోసియేషన్ సభ్యులు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బుధవారం కోర్టు ఆవరణలోని మీడియేషన్ సెంటర్‌లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పివి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డి ఆద్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ న్యాయవాదులకు ఇండ్లస్థలాలు, కాలనీ, రెండు లక్షల ఇన్సూరెన్స్ నుంచి ఐదు లక్షలు, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్, అదేవిధంగా నగరంలో ఐదు ఎకరాల భూమి విషయాలపై బార్ అసోసియేషన్ ఇచ్చిన వినతి పత్రం పరిశీలిస్తామని తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గం మంత్రి పొన్నంకు పూల మొక్క, శాలువా, చిత్రపటాన్ని ఇచ్చి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ లీగల్ సెల్ తరపున పలువురు సీనియర్ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మహిళా న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో పాటు పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ భవనంలో తాగునీటి ఏర్పాటు

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ః** వేసవి దృష్ట్యా వివిధ పనుల నిమిత్తం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయానికి వచ్చే ప్రజలు, కార్యాలయంలోని అధికారులు, సిబ్బంది కొరకు త్రాగునీటి ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన త్రాగునీటి ప్లాంట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం ఈ తాగునీటి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాలను ప్రభుత్వపరంగా అభివృద్ధి చేస్తున్నాం



**ప్రజాపక్షం/పెగడపల్లిః** ప్రభుత్వపరంగా దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అన్నారు. శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా గురువారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ఎల్లాపూర్, నామాపూర్ గ్రామాలలో శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయాలను ,బుధవారం రాత్ర నంచర్ల గ్రామంలోని సీతారాముల వారి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లాపూర్‌లో పోచమ్మతల్లి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలు అందించారు. నంచన్లలో ఆలయ కమిటీ చైర్మన్లు ప్రభుత్వ విప్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సంధర్భంగా అడ్లూరి లక్ష్మ ణ్ మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి కాసుగంటి రాజేందర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఒరుగుల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు సంది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రవి నాయక్, నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, రంగు మహేందర్, ఎద్దు శ్రీనివాస్, వడ్లూరి ప్రవీణ్, లింగంపల్లి మహేష్, నల్లగొండ రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధిః** నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. గురువారం భీమారం, మేడిపల్లి మండలాల్లో బీమారం, లింగంపేట, మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి ని కొనుగోలు చేయాలని కేంద్రం ఇంచార్జీలను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్‌లను అదనపు కలెక్టర్ పరిశీలించారు.

కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. కేంద్రంలోని వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. ఆయన వెంట పుడ్ ఇన్స్‌ఫెక్టార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# ఎన్నికల వేళ మద్యం నియంత్రణ ఎలా?

**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** సిర్పూర్ టి మండల కేంద్రంలో ఎటు చూసినా బెల్ట్ షాపు లే, బెల్ట్ షాపుల లేనీ గల్లీ లేదంటే అతిశయోక్తి లేదు. కొంత మంది బెల్ట్ షాపుల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా విక్ర యాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బార్ షాపులు, వైన్స్ మూసివేసిన అనంతరం వీరి దందాను ప్రారంభిస్తున్నారు. అర్ధరాత్రి, ఉదయం పూట మద్యం అమ్మకాలు చేస్తూ మందు బాబులకు 24 గంటల మద్యం అందుబాటులో ఉండే విధంగా అమ్మకాలు చేపడుతున్నారు. ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చిన మద్యం దుకాణాలు, ఇతర బార్, రెస్టారెంట్లలో మద్యం అమ్మ కాలపై నియంత్రణ, సమయ పాలన ఎప్పటికప్పుడు పరిశీలించే అధికారులు బెల్ట్ షాపుల నియంత్రణపై కొంచం కూడా శ్రద్ధ చూపడం లేదు. ఎన్నికల సమ యంలో విచ్చల విడిగా మద్యం రవాణా, అమ్మకం వలన ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు.



**కల్తీ మద్యం.. అధిక ధరలు..**

బెల్ట్ షాపుల నిర్వాహకులు తక్కువ ధరలకు లభించే మద్యం బాటిళ్ల నుండి అధిక ధరల్లో ఉండే మద్యం బాటిళ్లలో మద్యం నింపి కల్తీకి పాల్పడుతున్నారనే ఆరోపణలు అనేకం వినిపిస్తు న్నాయి. అంతేకాకుండా ప్రతి బాటిల్‌పై ఎంపిఆర్ ధరకు సుమారు 50 శాతం అధిక ధరకు అమ్మకం చేస్తూ మందు బాబుల జేబులు కొడుతున్నారు. విచ్చల విడిగా మద్యం అమ్మకాల వలన శాంతి భద్రతల సమస్య తలేత్తే అవకాశం అధికంగా ఉంది. ముఖ్యంగా రాత్రి వేళ యువత, గ్రామీణ ప్రాంత ప్రజలు మద్యం సేవించి గొడవలకు దిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

**అధికారుల నిర్లక్ష్యం బెల్ట్ షాపులకు వరం**

అధికారుల నిర్లక్ష్యం, మాముళ్ల మత్తు బెల్ట్ షాపుల నిర్వాహణకు కాసులు కురిపిస్తుంది. లైసెన్స్ పొందిన మద్యం దుకాణాల్లో ఉండే ప్రతి బ్రాండ్ బెల్ట్ షాపుల్లో అందుబాటులో ఉంటుంది.బెల్ట్ షాపుల నిర్వా హకులకు టార్గెట్ పెట్టి మరి అమ్మకాలు చేపిస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన సంబం ధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో విచ్చల విడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను నియం త్రించి, బెల్ట్ షాపుల నిర్వాహణను ప్రోత్సహిస్తున్న లైసెన్స్ వైన్స్ షాపుల యజమానులపై చర్యలు తీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రైతాంగాన్ని ఆదుకున్న అపర భగీరథుడు ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాపక్షం/ దండేపల్లి :** ఎల్లంపల్లి ప్రాజెక్టులో కనిష్ట స్థాయికి నీటి మట్టం పడిపోయిన గాని మంచిర్యాల ఎంఎల్ఏ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక చొరవ తీసుకుని ఎండిపో తున్న వరి పంటలకు గూడెం లిఫ్ట్ ద్వారా సాగు నీరు అందించి నియోజకవర్గ రైతాంగంను ఆదుకున్నారని, అపర భగీరథుడు ప్రేమ్ సాగర్ రావు అని మంచిర్యాల నియోజకవర్గ రైతాంగం అన్నారు. గురువారం కడెం కాలువ 30వ డిస్ట్రిబ్యూటర్ వద్ద సాగు నీటిని విడుదల చేసినందుకు గాను రైతులు కాలువలో దిగి ప్రేమ్ సాగర్ రావు చిత్రపటానికి జలాభిషేకం చేశారు.

## హామీలు అమలు చేయాలని రైతుల పోస్ట్ కార్డు ఉద్యమం

**ప్రజాపక్షం/చెన్నూరు/మంచిర్యాల:** గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని చెన్నూరు నియోజకవర్గంలోని రైతులు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా వరి ధాన్యానికి బోనస్ రూ. 500, రైతు భరోసా కింద రూ. 10 వేలకు బదులు రూ. 15 వేలు ఇవ్వాలని, రైతు కూలీలకు రూ. 12 వేలు చెల్లించాలని, రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని, రైతు బీమా, వర్షాలు రాక ఎండిపోయిన పంటలకు రూ. 25 వేలు నష్ట పరిహారం చెల్లించాలని సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. తెలం గాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, రైతులను, ప్రజలను ఆదుకోవాలని, పంట లకు నీరు అందక రైతాంగం విలవిలలాడుతుందన్నారు. ఇప్పటి కైన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిఎం రేవంత్ రెడ్డి రైతుల కష్టాలను గుర్తించి పరిష్కరించాలని కోరారు.



## నగర కాంగ్రెస్ మైనార్టీసెల్ చైర్మన్‌గా హైమద్‌అలీ



**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** కరీంనగర్ నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్‌గా సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మహమ్మద్ హైమద్ అలీని నియమిస్తూ మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్‌లో ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ స్థాయి నుంచి కార్యకర్తగా కొనసాగుతూ మైనారి టీల సమస్యలపై అవగాహన కలిగి ఉండడం, పార్టీలో క్రియాశీలక బాధ్యత వహించడం, క్రమశి క్షణ గల కార్యకర్తగా కొనసాగిన హైమద్ అలీకి ఈ బాధ్యత అప్పగించడం జరిగిందని డిసిసి అధ్య క్షుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన నియామ కానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి పురు మల్ల శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ఎ మోసిన్, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై ఏబివిపి దాడిని ఖండించండి




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఏబివిపి గుండాలుగా విద్యార్థులపై దాడులను నిరసిస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులతో స్థానిక మంకమ్మ తోటలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ సుమారు 100 మంది మతోన్మాద మూకలు విద్యార్థులపై దాడి చేశారని, గత రెండు రోజుల క్రితం పిడబ్ల్యూడి విద్యార్థిపై దాడి చేసిన ఏబిపివి చేయలేదని అబద్దాలు ప్రచారం చేసింద న్నారు. అందుకు సాక్ష్యాలతో ఎస్ఎఫ్ఐ నిరూపించింద న్నారు. దీంతో ఏబివిపి తిరిగి దాడికి ప్లాన్ చేసి అర్ధరాత్రి హాస్టల్స్ దూరి దాడికి పాల్పడిందన్నారు. దాడి చేయ కుండా అడ్డుకున్న యూనియన్ అధ్యక్షుడు అతీక్, ఎస్ ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపాజార్జీ, మరో 20 మంది విద్యార్థులపై దారుణంగా బౌతిక దాడికి పాల్పడ్డార న్నారు. అమ్మాయిలను సైతం జుట్టు పట్టుకుని ఈడ్చి దాడి చేసి గాయపర్చారన్నారు. గాయాలపాలైన విద్యార్థు లను అంబులెన్స ద్వారా హెల్త్ సెంటర్‌కు తరలిస్తుంటే హాస్పిటల్ వెళ్లకుండా అడ్డుకుని అంబులెన్స్‌లోని వారిపై దాడికి పాల్పడాలని ప్రయత్నించారన్నారు. సెక్యూరిటీ, ఇతర విద్యార్థులను సైతం భయభ్రాంతులకు గురిచేస్తూ దాడులు చేశారని, వారే గాయాలు చేసుకుని ఎస్ఎఫ్ఐ తమపై దాడి చేసిందని అబద్దాలు సృష్టించారన్నారు. హెచ్‌సియు క్యాంపస్‌లో విద్వేషాలు, దాడులు చేసే సంస కృతిని ఏబివిపి తీసుకువస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రోహిత్, జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కటూరి ఇశాక్, నాయకులు రాకేష్, సద్నిత్ కుమార్, రాక్షక్, శివ, గిరిచారన్, సతీష్, రాజు, శ్రీకాంత్, ఆదర్శ్, నరేష్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## ఓబి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** శ్రీరాం పూర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్‌పి ఓసిపి లోని ఓబిలో పనిచేస్తున్న కాంట్రాక్టు బ్లాస్టింగ్, వోల్వో డ్రైవర్లు, డంపర్ ఆపరేటర్ల సమస్యలను సిఆ ర్ఆర్ యజమాన్యం పరిష్కరించే విధంగా సంస్థ చొరవ తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దూరం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఓబీ లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మి కులు దాదాపు అందరూ వారికి బ్రతుకు తెరువును ఇచ్చే విలువైన భూములను, ఇండ్ల స్థలాలను కంపెనీకి ఇచ్చిన టువంటి భూ నిర్వాసితులే అని పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం కచ్చితంగా భూములు కోల్పోయిన వారికి పని కల్పించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కానీ బ్లాస్టింగ్ సెక్షన్ లో పనిచేస్తున్న కార్మికులను తొలగించే ప్రయత్నం సిఆర్ఆర్ కంపెనీ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. మొత్తం 28 మంది బ్లాస్టింగ్ కార్మికు లలో 12 మందిని తొలగించాలని కంపెనీ ప్రయత్నిస్తోం దని ఆరోపించారు. వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసు కొని బ్లాస్టింగ్ కార్మికులందరినీ యధావిధిగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు రోజుల నుండి కార్మికులు బోనస్ సమస్యను పరిష్కరించాలని విధులు బహిష్కరించి డిమాండ్లను తెలియజేసిన యాజమాన్యం స్పందించకపోవడం సరైన పద్ధతి కాదన్నారు. సంవత్సరా నికి ఒకసారి ఇవ్వాల్సిన బోనస్ ను 18 నెలలు గడు స్తున్నా పూర్తిస్థాయిలో చెల్లించకుండా సిఆర్ఆర్ యాజ మాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ విష యంలో సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని సమ స్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబి బ్లాస్టింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించండి



**ప్రజాపక్షం/నస్పూర్ :** సింగరేణి సంస్థలో పనిచే స్తున్న కార్మికుల సమస్య లను పరిష్కరించాలని శ్రీరాంపూర్ ఏరియా ఎస్సి, ఎస్టి అసోసియే షన్ వైస్ ప్రెసిడెంట్ నీలబోయిన కుమార్ అన్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును సింగ రేణి ఎస్సి, ఎస్టి సభ్యులతో కలిసి కార్మికుల సమస్యలను వివ రించి, వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి కార్మికులందరికీ 25 లక్షల వడ్డీ లేని రుణాన్ని మంజూరు చేయాలని కోరారు. కార్మి కులకు ఐటీ నుంచి మినహాయింపు పొందేలా చూడాలన్నారు. సింగరేణిలో డిపెండెంట్ అభ్యర్థులకు వయోపరిమితి 35 నుండి 40 సంవత్సరాలకు పెంచాలని కోరారు. సింగరేణిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏరియా కోశాధికారి చెరుపల్లి సురేష్, ఎస్టి ప్రెసిడెంట్ ఇస్లావత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా... ఒక్కరికి గాయాలు



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** మండలంలోని బూర్గుడ గ్రామ సమీపంలోని అంతర్ రాష్ట్ర రహదారిపై గురువారం సాయంత్రం ఆటో బోల్తా పడి ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మండలంలోని అప్ప పెల్లి గ్రామానికి చెందిన ఆటో ఆసిఫాబాద్ నుండి అప్ప పెల్లికి వెళ్లే క్రమంలో బూరుగుడ గ్రామ సమీ పంలో గల అంతర్ రాష్ట్ర రహదారిపై ఒక్కసారిగా ఎద్దు అడ్డు రావడంతో దాన్ని ఢీకొని బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు చునర్కర్ విక్రు కు చెయ్యి విరిగి, తలకు గాయాలు కాగా అతనిని వెంటనే స్థానికులు అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గో బ్యాక్ కాంగ్రెస్ నినాదంతో మాదిగలు..



**ప్రజాపక్షం/సోన్:** ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ శని గారపు రవి బుధవారం మండలంలోని జఫ్రాపూర్ గ్రామంలో మాట్లాడుతూ రాజకీయంగా రెండు ఎంపీ టీకెట్లతో పాటు కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ మాదిగ లకు కేటాయించిన బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో అండగా ఉంటామని, మాదిగల రాజకీయ అస్తిత్వాన్ని ఉనికిని చంపేసి, కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా ఓడిస్తా మని,రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకునేందుకు మాల లతో కుమ్మక్కైనారని,మాదిగలతో గోక్కున్న ముఖ్యమం త్రిని గద్దె దించడమే లక్ష్యంగా వాడవాడనా గో బ్యాక్ కాంగ్రెస్ నినాదంతో చావు డప్పు కొట్టడం ఖాయమని అన్నారు. ఖబర్దార్ బిడ్డ ముఖ్యమంత్రి హోదాలో ఎమ్మా ర్పీఎస్ ఉద్యమంపై మంద కృష్ణ మాదిగ పై నీతి నిజాయ తీగా మాట్లాడు,నీ ఆటలు సాగవు నీలాంటి వారిని ఎంద రినో చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్ ఉద్యమంకు ఉంది గుర్తు పెట్టుకొ యావత్తు మాదిగ ఉపకులాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కేటాయించకుండా 80 లక్షల మంది మాదిగలకు చేసిన అవమానాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ పార్టీ నాయకులు ఓట్లు అడగడానికి మాదిగ వాడలకు రానివ్వకుండా తరిమి కొట్టాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకురాలు సునీత, భాగ్యలక్ష్మి , సాయన్న, సాయి పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** భారత ఎన్నికల కమీషన్ నిర్దేశిం చిన షెడ్యూల్ ప్రకారం లోక్ సభ ఎన్నికలకు ఏప్రిల్ 18న గురు వారం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని పెద్దపల్లి పార్ల మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకట నలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పార్లమెంటరీ స్థానాలకు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో ఎన్నికలు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా పెద్దపల్లి పార్ల మెంటరీ స్థానానికి గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశామని అన్నారు. ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినే షన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రభుత్వ పని దినాలలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సమీ కృత జిల్లా కలెక్టరేట్ లోని రిటర్నింగ్ అధికారి చాంబర్ వద్ద నామి నేషన్లు స్వీకరించనున్నట్లు, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు ఉప సంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయని పెద్దపల్లి పార్ల మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# మతోన్మాద బిజెపిని ఓడించాలి




**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో దేశ భవిష్యత్తుకు విఘాతం కలిగించే మతోన్మాద బిజెపి పార్టీని ఓడించాలని కార్మిక వర్గానికి, రైతాంగానికి, ప్రజలకు ఐఎఫ్టియు జాతీయ ప్రధాన కార్యదర్శి తూముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం శ్రీరాంపూర్‌నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి, ప్రజల శ్రేయస్సుకు ఉపయోగపడే ఏ ఒక్క చట్టాన్ని కూడా పార్లమెంటులో అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఈ దేశంలో ఉన్నటువంటి ప్రైవేటు పరిశ్రమలను 1973 నాటికి జాతీయకరణ చేయడం ద్వారా అభివృద్ధి జరిగిందన్నారు. బిజెపి నినాదం దేశభక్తి, స్వదేశీ, జాతీయత ముసుగులో 10 సంవత్సరాలలో దేశ సంపద, సహజ వనరులు, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేసిందని మండిపడ్డారు. కార్పొరేట్ కంపెనీల ఆస్తులు భారీగా పెరిగాయని, కార్మికుల, రైతుల, ప్రజల ఆదాయాలు అంతకంతకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 50 కోట్ల మంది కార్మిక వర్గం ఉందని, 45 కోట్ల మంది అసంఘటిత, 5 కోట్ల మంది పబ్లిక్ సెక్టార్ లో ఉన్నారని, ఈ ప్రైవేటీకరణ విధానాలు ఇలానే కొనసాగితే సంఘటిత కార్మికులు పర్మినెంట్ ఉద్యోగాలు కోల్పోయి, ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా మారిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్‌ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు డి.బ్రహ్మానందం, జిల్లా అధ్యక్షులు టి.శ్రీనివాస్, టిజిఎల్‌బికెఎస్ జె.సంతోష్, ఎస్‌సిడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు జి.శోభ, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం.శంకర్ పాల్గొన్నారు.

## అవగాహనతో అగ్నిప్రమాదాల నివారణ...



**ప్రజాపక్షం/మంథని:** అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణసాధ్యమవుతుందని మంథని ఇంచార్జీ ఫైర్ ఆఫీసర్ సదానందం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో బాగంగా గత మూడు రోజులగా మంథని మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ చేసి అవగాహన కల్పిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని ఆర్టీసీ డిపో, బస్టాండ్, మర్రివాడ, మార్కెట్ ఏరియాల్లోని రెడ్డి కాంప్లెక్స్, అశ్వని హస్పటల్, రెనె హస్పటల్ ఆవరణలో అగ్నిప్రమాద నివారణ చర్యలపై అవగాహన కల్పించగా గురువారం మంథని పట్టణంలోని గ్యాస్ గోదాం ఏరియాలో ప్రజలకు మాక్ డ్రిల్‌తో అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరుగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగినప్పుడు అధైర్యపడవద్దని, ధైర్యంగా మంటలు ఆర్పివేసే ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఆర్ అశోక్, డీఓపీ కుమారస్వామి, ఫైర్‌మెన్ శ్రీనివాస్, హోంగార్డు నాగరాజుతో పాటు పాల్గొన్నారు.

## రైతులు జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాపక్షం/ ముత్తారం :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం రైతులు వేసవికాలంలో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ పాటించాలన్నారు.



ముత్తారం మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు ఈ వేసవి కాలంలో ప్రస్తుతం గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ వేసవి కాలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని ఈ నేపథ్యంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలేనని శ్రీకాంత్ అన్నారు. వ్యవసాయ పనులు ఉదయం 6:00 నుండి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల తర్వాతనే చేపట్టాలని ఆయన సూచించారు. ఈ వేసవి పూర్తి అయ్యే వరకు రైతులు వ్యవసాయ పనులు సూచించిన సమయం ప్రకారం పూర్తి చేసుకొని వడదెబ్బకు గురికాకుండా ఆరోగ్యం కాపాడుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీకాంత్ కోరారు.

## బిఆర్ఎస్ కు మరో షాక్...



**ప్రజాపక్షం/దిలావర్పూర్:** బీఆర్ఎస్ పార్టీకి నిర్మల్ నియోజకవర్గంలో మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. మండలంలో బిఆర్ఎస్ నాయకులు గురువారం ఆ పార్టీకి మూకుమ్మడిగా రాజీనామాలు చేసారు.ఇప్పటికే చాలా మంది ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులంతా కాంగ్రెస్ లో చేరుతున్నారు.బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,ప్రస్తుత మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి,ఎంపీపీ అక్షర అనిల్ కుమార్,మండల రైతు బంధు కో ఆర్డినేటర్ కె.రాజేశ్వర్,వైస్ ఎంపీపీ బాపురావు,కదిలి దేవస్థానం చైర్మన్ వెంకట్ రావు,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు స్వామి గౌడ్,ఆర్.మహేష్,తిరుమల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అమృత చిన్నరెడ్డి,న్యూ లోలం సర్పంచ్ ఒడ్నం సవిత కృష్ణ,దిలవార్పూర్ గ్రామ అధ్యక్షులు డానే రవి,బుజంగా రావు,కదిలి ఉప సర్పంచ్ మారుతి పటేల్,పిఎసిఎస్ డైరెక్టర్ దత్తురం పటేల్ సాంబాజీ పటేల్ నర్సారెడ్డి,మాజీ సర్పంచ్ ,ఎ.లక్ష్మ ణ్ సముందర్పల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఆత్మ డైరెక్టర్ సప్పాల రవి తో పాటు మరో 500 మందికిపైగా కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు.రేపు వీరందరూ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటించారు.

## రోడ్డుకు మరమ్మతులు



**ప్రజాపక్షం/ముత్తారం :** మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ నుండి పెద్దమ్మ గుడికి వెళ్లే ప్రధాన రహదారి గత వర్షకాలం కురిసిన భారీ వర్షాల వరద ప్రవాహానికి రోడ్డు కొట్టుకపోగా ఆ రోడ్డుకు గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తెగిపోయిన రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓడేడు బస్టాండ్ నుండి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు వెళ్లే రోడ్డు ఇటీవలే భారీ వర్షాలకు కొట్టుకుపోవడం జరిగిందని ఈ దారి తెగిపోవడంతో అటువైపు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఇక్కడి విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే రోడ్డు మనబంధువులు చేయాలని తమకు ఆదేశాలు జారీ చేయడంతో తెగిపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు మరమ్మతులు చేయించేందుకు కృషి చేసిన డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం లకు రైతుల తోపాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓడేడు గ్రామ మాజీ సర్పంచి సిరికొండ బక్కారావు, గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవునూరి సదానందం,బొల్లపల్లి పోశాలు గౌడ్,తోట సుధాకర్,నరాల మల్లయ్య తో పాటు పాల్గొన్నారు.

## పార్లమెంటు ఎన్నికలలో భాగంగా ముమ్మర తనిఖీలు



**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అధికారులు, పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. గురువారం మండలంలోని దుబ్బ పల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లో పెద్దపల్లి ఆర్ డి ఓ గంగయ్య , తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి , ఎస్సై సిహెచ్ శ్రవణ్ కుమార్ ,ఎస్ ఎస్ సి టీం లీడర్ అనిల్ రెడ్డి ల తో కలిసి తనిఖీలు నిర్వహించారు , ఈ సందర్భంగా ఆర్ డి ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం ఎన్నికల కోడు అమలులో ఉన్న దృష్ట్యా ఎవరైనా 50 వేలకు మించి నగదు రూపేనా తరలిస్తే డబ్బులు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ,పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బులు చేతులు మారే అవకాశాలు ఉన్నందున నేటి నుండి ముమ్మర తనిఖీలు చేపడుతున్నామని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని అన్నారు .వాహనాల తనిఖీల తో పాటు అనుమానితులను సైతం తనిఖీ చేపడతామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు, కొత్త వారు ఎవరైనా గ్రామాలలో సందర్శించిన డబ్బులు పంపిణీ చేపడుతున్న ఎన్నికల అధికారులతో పాటు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు , అనంతరం వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు, ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు దుర్గాధర్ , సతీష్ ,రమేష్ నాయక్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు...

**ప్రజాపక్షం/కోరుట్ల:** జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ కళాశాల కోరుట్లలో రెండు ఇంజనీరింగ్ (సివిల్ మెకానికల్) డిప్లొమాలకు ప్రవేశ పరీక్ష దరఖాస్తును ఈనెల 22 లోగా గడువు ముగుస్తుండడంతో విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ యం. రామప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష రాయుటకు కోరుట్ల, జగిత్యాల పట్టణాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆసక్తి గల 10 వ తరగతి విద్యార్థులందరు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యం ప్రయాణికులకు అవస్థలు



**ప్రజాపక్షం/దిల్వార్పూర్:** మండల కేంద్రంలో బస్ స్టేషన్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.బస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.బస్సుల కోసం వేచి చూసే క్రమంలో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని చెబుతున్నారు.నీడ కోసం ప్రయాణికులు చెట్ల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది చెట్లు కింద నుండి బస్సు వద్దకు వచ్చే వరకు బస్సు వెళ్లిపోవడంతో ప్రయాణికులు అగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు లేదా గ్రామ కమిటీ అధికారులు తాత్కాలిక షెడును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన

**ప్రజాపక్షం/మంథని:** మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో వసుమతి రెనె హస్పటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి మంచిస్పందన లభించింది. ఈ వైద్య శిభిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శ్రీరాంనగర్‌తో పాటు సమీపంలోని ప్రజలు బారీగా తరలిరాగా వైద్య మునిరుద్దీన్ పాషాతో పాటు సిబ్బంది వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రమణరాజు, రామేష్, శ్రీకాంత్, వెంకటరమణ, ఆస్పత్రి నిర్వాహకులు ఆర్ల శేఖర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లేశం



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసల గ్రామానికి చెందిన గుర్రాల మల్లేశం ను నియమించారు, ఈ సందర్భంగా గురువారం మల్లేశం నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ , హార్దిక శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

## గో డిసేరా గ్రామంలో రేణుక ఎల్లమ్మ నాటక ప్రదర్శన

**ప్రజాపక్షం/లోకేశ్వరం:** మండలంలోని గో డిసెర గ్రామంలోని శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అలాగే గ్రామంలోని మాజీ సర్పంచ్ బోజవ్వ గంగాధర్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన రేణుక ఎల్లమ్మ నాటక ప్రదర్శన నిర్వహించారు.మాజీ సర్పంచ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ చరిత్ర నాలుగు రోజుల పాటు చెప్పడం జరిగిందని మండల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమం తిలకించడం జరిగిందని తెలియజేశారు.

# ఊపందుకున్న వరి కోతలు... రైతన్నపై ఇంధన భారం



ప్రజా పక్షం/ముత్తారం : పంట వేసింది మొదలు కోతకోసే వరకు ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. ప్రస్తుతం ముత్తారం మండలం లో వరి కోతలు ఊపందుకున్నాయి. రైతులు వరి కోతలను హార్వేస్టర్ యంత్రాల ద్వారానే కోయిస్తున్నారు. హార్వేస్టర్ ద్వారా పంట కోయిస్తుండటంతో కూలీల కొరత, కోసే సమయం తగ్గినా.. ఖర్చులు మాత్రం తగ్గట్లేదు. డీజిల్ ధరలు పెరగడంతో హార్వేస్టర్ యజమానులు సైతం రేట్లను పెంచుతున్నారు. ఇది రైతుకు మోయలేని ఆర్థిక భారంగా మారింది.ఊపందుకున్న వరి కోతలువేసవి సీజన్‌లో పండించిన వరిపంట కోత దశకు వచ్చింది. గత నెలరోజుల నుండి వరి కోతలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం వరికోతలు ఊపందుకున్నాయి. వరి కోతలు ప్రారంభం కావడంతో హార్వెస్టర్లన్నీ బిజీ అయ్యాయి. వరి కోయించడానికి రైతన్న వారం రోజుల పాటు వరి కోసే యంత్రం కోసం ఎదురుచూడాల్సి వస్తోందని రైతన్నలు చెబుతున్నారు.రైతన్నపై ఇంధన భారంఇంధన ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. లీటర్ డీజిల్ ధర రూ.98 కు చేరింది. పెరిగిన డీజిల్ ధరలతో కోతలకు ఉపయోగించే హార్వెస్టర్ అద్దె భారమవుతోంది. వరి పొలం కోసేందుకు గంటకు వరి కోసేందుకు రూ.2,000 పైనే వసూలు చేస్తున్నారు.

## గాగిరెడ్డిపల్లెలో బ్రహ్మంగారి చరిత్ర



ప్రజాపక్షం/చిగురుమామిడి: చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లెలో గ్రామ కళాకారులచే ప్రదర్శింపబడుతున్న కాలజ్ఞాన తత్వవేత్త శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి సంపూర్ణ జీవిత చరిత్ర గత రెండు రోజులుగా కొనసాగింది. మండలం రోజులు నిష్టతో నేర్చుకుని ప్రదర్శించిన ఈ బ్రహ్మంగారి చరిత్రకు విశేష స్పందన లభించింది. కళాకారులు కళాభిమానులు భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కళాకారుల కమిటీ జిల్లా అధ్యక్షుడు వంగ సుధాకర్ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు సన్నీల్ల వెంకటేశ అందె స్వామి, కళాకారులు మొగిలి, కొమురయ్య, బాలయ్య, చంద్రారెడ్డి, మధుసూధన్, రాజయ్య, మల్లికార్జున్ రెడ్డి, రమేష్, చంద్రయ్య, కుమారస్వామి, తిరుపతి, మల్లయ్య, అంజయ్య, శ్రీనివాస్, శంకర్, పోచయ్య, కిష్టయ్య, సంపత్, రవీందర్ పాల్గొన్నారు.

## ధర్మపురికి తరలిన పెగడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/పెగడపల్లి: పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ధర్మపురిలోని శ్రీ లక్ష్మి నరసింహస్వామి గార్డెన్స్‌లో గురువారం నిర్వహించారు. జెడ్పిటిసి కాసుగంటి రాజేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర రాములు, మాజీ మార్కెట్ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, ఎంపిటిసిలు కడారి సుప్రియ తిరుపతి, సింగసాని విజయలక్ష్మి స్వామి, పూసాల శోభ తిరుపతి, మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, మాజీ సర్పంచ్ రవినాయక్, నంచర్ల ప్యాక్స్ మాజీ చైర్మన్ అమిరిశెట్టి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సంది మల్లారెడ్డి, పెగడపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ వడ్లూరి ప్రవీన సీనియర్ నాయకులు కొత్తపల్లి భాస్కర్, బోయినపల్లి భాస్కర్‌రావు, బందారి శ్రీనివాస్, చెట్ల కిషన్, అరికట్ల సంజీవ్, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, వెల్మ బలరాంరెడ్డి, సుంకె దుర్గా ప్రసాద్, ఉప్పల ఉమారాణి పాల్గొన్నారు.

## 22వ తేదీ నుంచి కెసిఆర్ రోడ్ షోలు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలోని 8 లోక్‌సభ స్థానాల్లో 8 మంది బిఆర్ఎస్ ఎంపిలు గెలుస్తారని అన్ని సర్వేలు చెబుతున్నాయని బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ అన్నారు. లోక్ సభ అభ్యర్థులకు హైదరాబాద్‌లో కెసిఆర్ దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారం, వ్యూహాలకు సంబంధించి సమగ్ర చర్చ జరిపారు. ఈ మేరకు కెసిఆర్ చేతుల మీదుగా కరీంనగర్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా ఆ పార్టీ నుంచి బి ఫారాన్ని బోయినపల్లి వినోద్‌కుమార్‌కు అందజేశారు. లోక్ సభ ఎన్నికల ఖర్చుల నిమిత్తం నియమావళిని అనుసరించి అభ్యర్థులకు రూ.95 లక్షల చెక్కును అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహించాలని కెసిఆర్ నిర్ణయించారు. అధినేత కెసిఆర్ బస్సు యాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌పై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపారు. గెలుపు తమదేనని కెసిఆర్ ఉత్సాహం నింపారు. ఉదయం పొలంబాట, సాయంత్రం రోడ్డుషోలు, కార్నర్ మీటింగ్‌లతో ప్రచారంలో ప్రజలకు దగ్గరవ్వాలన్నారు. ఈ నెల 22 నుంచి కెసిఆర్ రోడ్ షోలు మొదలవుతాయన్నారు. రైతులు పోస్టు కార్డు ఉద్యమం చేపట్టే విధంగా ప్రచారం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకోవాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది.

## వడ్లు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



ప్రజాపక్షం/చిగురుమామిడి: పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా చిగురుమామిడి మండల సుందరగిరి గ్రామ బిజెపి యూత్ అధ్యక్షులతో కలిసి ప్రచారం నిర్వహించారు. పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్‌కు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక మోసపూరిత హామీలు ఇచ్చిందని, ప్రధానంగా రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతులకు భరో కింద రూ.15వేలు, మహిళలకు ప్రతి నెల రూ.2500 బ్యాంకులో వేస్తామని మరిచిందన్నారు. రైతులు పండించే వరిధాన్యంలో తాలు, తరుగు, కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు చేస్తామని, క్వింటాలకు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామని మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు రాబోయే ఎన్నికల్లో ఓట్ల ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షుడు అచ్చ రవీందర్, బూత్ అధ్యక్షుడు, తుల్లెల వెంకటేశ్వర్లు, కాశవేని రమేష్, పెసరి పర్శరాములు, దొంత కర్ణాకర్, పొన్నం శ్రీకాంత్, గందె కుమార్, దుర్గం మహేష జీరవేణిన నవీన్, గంగిపల్లి శ్రీధర్ తదితరులున్నారు.

## మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్



ప్రజాపక్షం/చిగురుమామిడి: గత ఎన్నికల్లో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆరోపించారు. చిగురుమామిడి మండల కేంద్రాల్లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ప్రజలకు ఇచ్చి ప్రజల మనోభావాలతో చెలగాటం ఆడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటై ఇన్ని రోజులు గడుస్తున్నా కానీ, ప్రజలకు ఇచ్చి హామీలను ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజల అవసరాలను తీర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా వారిని ఎన్నో రకాలుగా ఇబ్బంది పెడుతుందని, ఇప్పటికీ బోనస్ ప్రకటించకపోవడం సిగ్గు చేటన్నారు. కరీంనగర్ అభివృద్ధి జరగాలంటే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## సమాజ్‌వాద పార్టీకి మారం తిరుపతి యాదవ్ రాజీనామా



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్: గురువారం స్థానిక పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వారి నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన సుల్తానాబాద్ మండల అధ్యక్షులు సదానందం యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జూలపల్లి మండల అధ్యక్షుడు వెంకటరమణ యాదవ్, ఎలిగేడు మండల అధ్యక్షులు తంగేళ్ల శ్రీనివాస్ యాదవ్, శ్రీరాంపూర్ మండల అధ్యక్షులు తాత రాజు యాదవ్, మండల అధ్యక్షులు ఐలయ్య యాదవ్ గార్లతో కలిసి పత్రికా ముఖంగా సమాజ్ వాది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. వారి వ్యక్తిగత కారణాలతో పార్టీ సిద్ధాంతాలకు, ఎజెండా అంశాలకు పనిచేయలేకపోతున్నానని సమాజ్వాది పార్టీ నా కుటుంబమని నా కుటుంబం నుంచి నేను వెళ్ళిపోతున్నందుకు చాలా బాధగా ఉందని తెలియపరుస్తూ సమాజ్వాది పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు అఖిలేష్ యాదవ్ గారు మా రాజీనామాలను ఆమోదించాలని కోరుతూ రాజీనామాలు సంయుక్తంగా చేయడం జరిగింది.

## వైభవంగా రామయ్యకు పట్టాభిషేకం



ప్రజాపక్షం/ఇల్లందకుంట: అపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రామయ్యకు పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శేషం రామాచార్యులు, వంశీధరాచార్యుల ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులకు పుష్పాలంకరణ చేసి సామూహిక పారాయణం, హోమం నిర్వహించారు. దాతలు బహుకరించిన సువర్ణ పుష్పాలచే స్వామివారికి స్వర్ణపుష్పార్చన చేశారు. అంతకు ముందు పట్టాభిషేక మహోత్సవం గురించి అర్చకులు చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం ఎస్ఆర్‌కె పాల డెయిరీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సుధాకర్, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/వీణవంక: వీణవంక గ్రంథాలయాన్ని వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథ పాలకురాలు ఎం.కె లక్ష్మి అన్నారు. గ్రంథాలయాలు, వాటి ఉపయోగాలపై అవగాహన సదస్సు నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేయగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సుమారు 60 మంది పాల్గొన్నారు. వేసవి కాలంలో సమయాన్ని గ్రంథాలయంలో కేటాయించుకుని పుస్తక పఠణ శక్తి పెంపొందించుకుని చిన్నతనంలోనే పోటీ పరీక్షలపై అవగాహన వస్తుందన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చుకుంటూ ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు లింగయ్య పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయంలో సభ్యత్వం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సేవకురాలు పద్మ తదితరులున్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సాంబారి కొమురయ్య



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా విస్తృత స్థాయి సమావేశం కరీంనగర్ కృషి భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శిగా సాంబారి కొమురయ్యను జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య నియమించినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ కో ఆర్డినేటర్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలువల రామచంద్రం,సతీష్‌లకు కొమురయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## రౌడీషీటర్లు బైండోవర్

ప్రజాపక్షం/కొత్తపల్లి: పార్లమెంటు ఎన్నికల తరుణంలో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకుర్తి గ్రామానికి చెందిన ఐదుగురు రౌడీ షీటర్లు, పాత నేరస్తులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అస్తపురం విష్ణు, అస్తపురం ఆంజనేయులు, మేక శివకుమార్, అస్తపురం పవన్ కుమార్, అస్తపురం వంశీకృష్ణలను బైండోవర్ చేశారు.

# ఉక్కపోతతో జనం అస్తవ్యస్తం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** రాజన్నసిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఉష్ణోగ్రతలు నానాటికి పెరగడంతో ఎండలు దగదగ మంటున్నాయి.మధ్యాహ్నం పదిగంటలు దాటడంతోనే 42 డిగ్రీలు దాటుతోంది.వచ్చే నెలలో మరింతగా పెరగవచ్చని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.దీంతోపాటుగా వడగాలులు వీస్తున్నాయి.మద్యహ్న వేళల్లో ఎండకు అత్యవసర వేళల్లోనే భయటకు వెళ్ళవలసి వస్తోందని ప్రజలు చెబుతున్నారు.కొన్ని జిల్లాలో ఎల్లో అలెర్ట్ వాతవరణ శాఖ జారిచేసింది.మరోవైపు పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని వైద్యులు కోరుతున్నారు.చెరువులు,కుంటలకు ఈతలకు వెళ్ళవద్దని వెళ్ళవలసి వస్తే ఈతవచ్చిన నిపుణులతో వెళ్లాలని,జాగ్రత్తలు తీసుకుంటు వెళ్ళాలని మరోవైపు పోలీసులు సూచనలు చేస్తున్నారు.ఈసారి గతంలో కంటే ఎండలు ఎక్కువగా ఉండటంతో జనం నానా తంటాలు పడుతున్నారు.కొంతమంది నామమాత్రంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసి మీడియాకు ఫోజులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు.ప్రజాసంక్షేమం కోసం ఏఒక్క నాథుడు పనిచేయడం లేదని జనం అల్లాడిపోతున్నారు.సాధరణం కంటే ఉష్ణోగ్రతలు పెరగడంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పర్యావరణవేత్తలు అంటున్నారు.ఈ ఎండలు మనం కృత్రిమంగా ఉండకుండా సీసీరోడ్డు వేయడంతోనే ఇలా .జరుతుందన్నారు.ఇంటి వద్ద సీసీలు,రోడ్డుపై కంకర ప్రకృతి వినాశనం కూడా మరోకారణం అవుతుందని ప్లాస్టిక్ కూడ పెనుభూతంగా మారుతుంది.భానుడి భగభగలతో ప్రజలు జంకుతున్న వైనం నెలకొంది.ట్రాఫిక్‌కూడా నిర్మానుశ్యంగా ఉంటుంది.తస్మాత్ జాగ్రత్త అని అధికారులు హెచ్చరికలు జారిచేస్తున్నారు.వ్యాపరస్థుల కూడా మందకోడిగా ఉండటం విశేషంగా మారింది.ఐదు అయిందంటే ప్రజలు భయటకు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నారు.



## చెరువులో పడి యువకుని మృతి..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఉన్న గిద్దచెరువు వద్ద పూడిక తీసి ఉన్న నీటి గుంతలో పడి మృతి చెందిన విషయం అందరిని కలిచివేసింది. వివరాలకి వెళితే కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన మిర్యాల్‌కార్ కిషన్ కుమారుడు సాయికృష్ణ(25) మేకలు కాయడానికి వెళ్లాడు. మందలో ఉన్న ఒకటి మేక గిద్దచెరువులో పడింది. దానిని కాపాడటానికి వెళ్లి నీరు ఎక్కువగా ఉన్న నీటి నిల్వ ఊబిలోకి తీసుకెళ్లింది. అక్కడే స్థానికులు ఇద్దరు సమాచారం అందించారు.అతడు చెరువులోకి వెళ్ళగా ఈతగాళ్లు వెళ్ళి తీసుకువచ్చారు. అప్పడికే తన ప్రాణాలను విడిచాడు. వెంటనే పోలీసు ఠాణాలో పిర్యాదు చేయగా పోస్టుమార్టం కోసం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్ళారు. చేతికి వచ్చిన కొడుకుని విగతజీవిగా చూడటంతో తల్లితండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## ఆలయ నిర్మాణానికి వాకర్స్ అసోసియేషన్ విరాళం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల పట్టణ పోచమ్మ వాడలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సంతాన నాగలక్ష్మి ఆలయానికి ఎస్‌కెఎన్‌ఆర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 5016 రూపాయల విరాళం అందించారు. ఈమేరకు గురువారం అసోసియేషన్ అధ్యక్షులు ఎర్ర నర్సయ్య వాకర్స్ మిత్రులతో కలిసి 5016 నగదు రూపాయలను ఆలయ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ములసపు రాజన్న, గంగన్న, ప్రధాన కార్యదర్శి పరంధాములు, కోశాధికారి శ్రీనివాస్, పాత్రికేయులు పురుషోత్తంరెడ్డి, సభ్యులుకృష్ణ, రవీంధర్, రాంమూర్తి శ్రీనివాస్, వశిష్ట, సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు

## గ్రామాల్లో తాగునీటిపై దృష్టి సారించండి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** వేసవి కాలం సమీపించడంతో తాగునీటి పై అధికారులు దృష్టి సారించాలని ఎంపిపి జాజాల భీమేశ్వరీ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జాజాల భీమేశ్వరీ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యామాపూర్ ఎంపిటిసి భోరిగం వివేకవర్థిని మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో కొందరికి విద్యుత్ జీరో బిల్లు రావడం లేదని సభ దృష్టికి తీసుకెళ్లారు. డబ్బా ఎంపిటిసి శాంతి మాట్లాడుతూ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సభలు ఏర్పాటు చేసినప్పుడు సమాచారం ఇవ్వడం లేదన్నారు. దీంతో ఎంపిపి, ఎంపిడివో కల్పించుకుని అలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిపి భీమేశ్వరీ మాట్లాడుతూ గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్యంపై త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వల్ల ఎక్కువ సమయం తీసుకోకుండా సమావేశాన్ని త్వరగా ముగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, ఎంపిడివో రాజేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, ఎంపిటిసిలు అధికారులు పాల్గొన్నారు.



## సివిల్స్ ర్యాంకర్ సహనకు టిఎన్జీవోల అభినందన

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ పట్టణానికి చెందిన పత్రికా విలేకరి కొలనుపాక అనిల్ కుమార్ కూతురు సహనకు ఆల్ ఇండియా యూపిపిఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో 739 ర్యాంకు సాధించినందుకు గాను టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిధిగా టీఎన్జీవోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ హాజరై సహనకు శాలువా, పూలబొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మ(న్రావు, నాయకులు నాగుల నరసింహస్వామి, రాగి శ్రీనివాస్, కిరణ్ కుమార్ రెడ్డి, ఇరుమల్ల శారద, సబిత, సునీత, శైలజ, సుస్మిత, హర్మీందర్‌సింగ్, మారుపాక రాజేశ్ భరద్వాజ్, వెలిచాల సుమంత్‌రావు, ఒంటెల రవీందర్‌రెడ్డి ,రమేష్, జలాలుద్దీన్, మల్కా రాజేశ్వర్‌రావు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన బుగ్గారం యువకులు

**ప్రజాపక్షం/బుగ్గారం:** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంకు చెందిన యువ నాయకులు చల్ల నరేష్, మహేష్ గురువారం రోజు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేతుల మీదుగా పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు వేముల సుభాష్, నగునూరి నర్సగౌడ్, పెద్దనవేణి శంకర్, కొడిమ్యాల రాజన్న, సిగిరి అంజిత్‌కుమార్, జంగా శ్రీనివాస్, తాడేపు లింగన్న, కాశెట్టి రమేష్, రెవెల్లి రాజు, బొంతల సతీష్ పాల్గొన్నారు



## ఇసుక డంపుకు బహిరంగ వేలం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపును రెవిన్యూ అధికారులు పట్టుకోగా నేడు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ వీర్ సింగ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. కాగా పట్టుకున్న ఇసుక పది ట్రిప్పుల వరకు ఉంటుందని ఆసక్తి గల వ్యక్తులు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ రవాణా గురించి తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు.

## ప్రతి గ్రామంలో కూలీల సంఖ్య పెంచాలి

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నాలుగు మండలాలు సుల్తానాబాద్,జులపల్లి, ఎలిగేడ్,ఓదెల ఉపాధి హామీ పథకం క్షేత్రశాయి సిబ్బందితో సమీక్షా సమావేశం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్ నిర్వహించారు.ఈ సమావేశంలో చర్చించిన అంశాలు .ప్రతి గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచడం..పని వద్ద సౌకర్యాల కల్పన నిడా, నీరు వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిడి సత్యనారాయణ, ఎంపిడివో దివ్య దర్శన్ రావు, హెచ్ ఆర్ మేనేజర్ రమేష్,, ఏ పీ ఓ లు, జే ఈ లు, టి ఎ లు,,ఫీల్డ్ అసస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎంపి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారు..

**పజాపక్షం/ ఎల్లారెడ్డిపేట:** పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్,బీజేపిలకు తగిన గుణపాఠం చెప్తారని ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ అధ్యక్షులు సద్దిలక్ష్మారెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాట నర్సయ్య తెలిపారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు,పార్టీలో తాజమాజీ సర్పంచ్ నేవూరివెంకట్‌రెడ్డి చేరగా సాధరంగా వారిని ఆహ్వానించి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తల్లిలాంటి కాంగ్రెస్‌ను వదిలి అత్తరింటికి వెళ్ళి వచ్చినట్టైందని చమత్కారంగా మాట్లాడారు. గతంలో ఉమ్మడిజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశానన్నారు. పది సంవత్సరాలు బీఆర్‌ఎస్‌లో పనిచేశానని అయిన తగిన గుర్తింపు దక్కలేదని విలేకరుల సమావేశంలో చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్‌గౌస్, గూడవిజయ్‌రెడ్డి, సంతోష్‌గౌడ్ తదీతరులున్నారు.



## కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడమల జయలక్ష్మారెడ్డి గురువారం జగిత్యాల లోని ఇందిరా భవన్‌లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డా. ఎడమల శైలేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భూక్య సరళ, పిఎసిఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, కోనాపూర్ మాజీ సర్పంచ్ తోడేటి శేఖర్ గౌడ్, నాయకులు బేర మహేష్, సన్నీ, ఆశాది హరీష్ తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా రాముల వారి కల్యాణం

**ప్రజాపక్షం/వెల్గటూర్ :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల వ్యాప్తంగా రాములోరి కళ్యాణం బుధవారం రోజున అన్ని ఆలయాల్లో ఘనంగా నిర్వహించారు. వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామనవమి వేడుకలో భాగంగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నరేష్, కోశాధికారి కిరణ్, జగదీశ్వర్,సతీష్, పాలకవర్గం సభ్యులు, స్థానిక నాయకులు మురళి, భరత్, సందీప్ రెడ్డి, ఉదయ్, శ్రీను, హనుమాన్ యూత్ సభ్యులు పరాంకుశం సాయి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి పట్టణంలో ఉన్న పలు పెట్రొల్ బంక్ లలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనీ పెద్దపల్లి అగ్నిమాపక అధికారి డి.శ్రీనివాస్ తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని వి.ఎల్.జి మల్లేశం, విజయలక్ష్మి ఫిల్లింగ్ స్టేషన్, శ్రీ రాజరాజేశ్వర ఫిల్లింగ్ స్టేషన్, జకోటియా ఫిల్లింగ్ స్టేషన్ నందు అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ సిస్టమ్ ను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు.పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రికల్ ఫైర్ జరిగినప్పుడు తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగిందనీ తెలిపారు.పెట్రోల్ పంపులలో పనిచేసే సిబ్బందికి ఫైర్ ఎక్స్టింగిషర్లు ఎలా వాడాలో పూర్తిగా తెలిసి ఉండాలని, దీనికి సంబంధించి యాజమాన్యం పూర్తి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ మహేందర్ రెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ జి.శ్రీనివాస్ , పెద్దపల్లి స్టేషన్ అగ్నిమాపక సిబ్బంది శ్రావణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, హోమ్ గార్డు ఎండి. అజ్జు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## గైడియల్ ఒలంపియాడ్ పరీక్షలో జ్యోతి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకడమీ చెందిన విద్యార్థులు గతనెల నిర్వహించిన గైడియల్ ఒలంపియాడ్ పరీక్షలో పి.అనిరుద్ 6వ తరగతి గైడియల్ సైన్స్, ఒలంపియాడ్ లో స్టేట్ 9వ ర్యాంకు, సుబియా ఆఫ్రా 7వ తరగతి గైడియల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లొ డిస్ట్రిక్ 1వ ర్యాంకు, సిహెచ్ కీర్తన 7వ తరగతి గైడియల్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో డిస్ట్రిక్ 4వ ర్యాంకులు సాధించారు. వీరిని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌రావు, మౌనికరావు, రజితరావు, అజితారావు, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

